సవ్యథా మిత్యర్థః, కఠినా చ సా విషమా నిమ్నోన్నతా చ తాం * ఖఞ్జకుబ్జాదివద న్యతరస్య ప్రాధాన్యవివక్షయా * 'విశేషణం విశేష్యేణ బహుళమ్' ఇతిసమాసః, ఏకవేణీమ్ = ఏకీభూతవేణీం * 'పూర్వకాల' ఇత్యాదినా తత్పురుషః, తథాభూతాం తాం శిఖామ్, అయమితాః = అకర్తితోపాన్తాః - నఖా యస్య తేన కరేణ, గణ్డాభోగాత్ = కపోలవిస్తారాత్, అసకృత్ = ముహుర్ముహుః, సారయన్తీమ్=అపసారయన్తీం 'తాం పశ్య' ఇతి పూర్వేణ సంబన్ధః. అసకృత్సారణా చ్చిత్తవిభ్రమదశా సూచితా.

ఆద్యే = మొదటిదైన, విరహదివసే = వియోగదినమందు, దామ = పుష్పమాలికను, హిత్వా = మాని, యాశిఖా = ఏతలకట్టు, బద్ధా = కట్టఁబడినదో, శాపస్య = శాపముయొక్క, అన్తే = చివరయందు - అనఁగా శాపము ముగిసినప్పుడు, విగళితశుచా - విగళిత = తీఱిన - శుచా=దుఃఖముగలవాఁడనగు, మయా = నాచేత, ఉద్వేష్టనీయామ్ = విప్పఁబడవలసినదియు, స్పర్శక్లిష్టామ్ - స్పర్శ = స్పర్శము కలిగినప్పుడు, క్లిష్టామ్ = (కేశమూలములయందు) నొప్పితోఁ గూడుకొన్నదియు, కఠినవిషమామ్ - కఠిన = పరుషమును - విషమామ్ = ఎగుడుదిగుడును, అయిన, ఏకవేణీమ్ - ఏక = ఒకటే అంటుగా అయిన-వేణీమ్=జడగానున్న, తామ్=ఆశిఖను, అయమితనఖేన - అయమిత = త్రుంపఁబడనికొనలుగల - నఖేన = గోళ్లుగలదైన, కరేణ = చేతితో, గణ్డాభోగాత్ - గణ్డ = చెక్కిలియొక్క - ఆభోగాత్ = విరివినుండి, అసకృత్ = మాటిమాటికి, సారయన్తీమ్ = త్రోసివేయుచున్నదైన, (నా కాంతను చూడుము అని 27-వశ్లోకముతో నన్వయము). పలుమాఱు త్రోయుటచే చిత్తవిభ్రమము సూచింపఁబడుచున్నది.

తా.—నాతో వియోగము ఏదినమందు కలిగినదో ఆదినమే ఆతరుణి పువ్వుదండను చెరుపుకొనకయే తలవెండ్రుకలను కట్టుకొన్నది. ఆశిఖను శాపము తీఱిన వెంటనే నాదుఃఖము తీఱి నేను పోయి విప్పవలయును. అంతవఱకును ఆశిఖ సంస్కారములేక అట్లే ఒకటే జడగా అంటుగట్టుకొని యుండును. దానిని తాఁకిన యెడల అందలివెండ్రుకలవేదులయందు నొప్పిగలుగును. మఱియు ఆయేకవేణి కఠినముగాను ఎగుడుదిగుడుగాను ఉండును, విశాలమైనచెక్కిలిపైఁ బడియుండును, దానిని నాసఖి ఎక్కువగానెదిగియున్నగోళ్లుకల తనచేతితో చెక్కిలినుండి పలుమాఱు ఆవలికి త్రోసివేయుచుండును. అట్టుండు నాతన్విని నీవు చూడుము.

ప.—'ఆద్యే' - నాతోడియెడఁబాటు కలిగినదినమందే నాకాంతవిరహవ్రతమారంభించినది. 'బద్ధా'-తలవెండ్రుకలు తమంతట అట్లు అంటుకట్టుకొనిపోలేదు,

ంటి యేమనిన, ఆ కాంత వానిని విరహవ్రతార్థము అట్లు కట్టుకొన్నది. 'దామహీ త్వా'-విరహవ్రతముగావున పువ్వులసరములను తలలో ధరింపలేదు. 'మయా ఉద్వేష్టనీయామ్'- మహాపతివ్రతగావున నేను విప్పవలెను అయంటుజడను అట్లే ధరించి యుండును; 'స్పర్శక్లిష్టామ్' - దువ్వుట మొదలయినసంస్కారములు లేనందున తాకిన నొప్పి గలిగించును. 'అయమితనఖేన' - గోరుకొనలు గిల్లివేయకుండుట వ్రతార్థమును, దేహసంస్కారనిరపేక్షతచేతను. 'అసకృత్' - పలుమాఱు త్రోయుట చిత్తభ్రమచేత.

సా సన్న్యస్తాభరణ మబలా పేశలం ధారయన్తీ
శయ్యోత్సఙ్గే నిహిత మసకృ ద్దుఃఖదుఃఖేన గాత్రం
త్వా మ ప్యస్రం నవజలమయం మోచయిష్య త్యవశ్యం,
ప్రాయ స్సర్వో భవతి కరుణావృత్తి రార్ద్రాన్తరాత్మా. 32.

సేతి.—అబలా = దుర్బలా, సంన్న్యస్తాభరణం = కృశత్వా త్పరిత్యక్తాభరణమ్, అసకృత్ = అనేకశః, దుఃఖదుఃఖేన = దుఃఖప్రకారేణ * 'ప్రకారే గుణవచనస్య' ఇతి ద్విర్భావః, శయ్యోత్సఙ్గే నిహితం, పేశలం = మృదులం, గాత్రం = శరీరం, ధారయన్తీ = వహన్తీ, అనే నాత్యన్తాశక్త్యా మూర్చావస్థా సూచ్యతే, సా = త్వత్సఖీ, త్వా మపి, నవజలమయం = నవామ్బురూపమ్, అస్రం = బాష్పమ్, అవశ్యం = సర్వథా, మోచయిష్యతి*'ద్వికర్మసు పచాదీనా ముపసంఖ్యానమ్' ఇతి ముచేః పచాదిత్వా ద్ద్వికర్మకత్వం, తథాహి, ప్రాయః = ప్రాయేణ, ఆర్ద్రాన్తరాత్మా = మృదుహృదయః - మేఘ స్తు ద్రవా న్తశ్శరీరః, సర్వః, కరుణా = కరుణామయీ - వృత్తిః = అన్తఃకరణవృత్తిః - యస్య స-కరుణావృత్తి ర్భవతి; అస్మి న్నవసరే సర్వథా త్వయా శీఘ్రం గన్తవ్య మనన్తరదశాపరిహారా యేతి సందర్భాభిప్రాయః. ననుకిమిద మాదిమాం చక్షుఃప్రీతి ముపే క్ష్యావస్థాన్తరా ణ్యేవ తత్రభవా న్కవి రావృతవాన్? ఉచ్యతే—

† 'సంభోగో విప్రలమ్భ శ్చ ద్విధా శృఙ్గార ఇష్యతే
సంయుక్తయో స్తు సంభోగో విప్రలమ్భో వియుక్తయోః.
పూర్వానురాగ మానాఖ్య ప్రవాస కరుణాత్మనా
విప్రలమ్భ శ్చతు ర్ధాత్ర ప్రవాస స్తత్ర చ త్రిధా.
కార్యతః సంభ్రమా చ్ఛాపా దస్మి న్కావ్యే తు శాపజః.
ప్రాగసంగతయో ర్యూనోః సతి పూర్వానురఞ్జనే
చక్షుఃప్రీత్యాదయోఽవస్థా దశ స్యు స్తత్క్రమో యథా.

దృ ష్ట్మన స్సఙ్గసఙ్కల్పా జాగరః కృశ తారతిః
హ్రీత్యాగో న్మాద మూర్ఛాన్తా ఇత్యనఙ్గదశా దశ.
పూర్వసఙ్గతయో రేవ ప్రవాస ఇతి కారణాత్
న తత్ర పూర్వవ చ్చక్షుఃప్రీతి రుత్పత్తు మర్హతి.
హృత్సఙ్గస్య తు సిద్ధ స్యా ప్యవిచ్ఛేదోఽత్ర వర్ణ్యతే
అన్యా శ్చ పూర్వవ ద్వాచ్యా ఇతి తావ ద్వ్యవస్థితిః.
వైయర్థ్యా దాదిమాం హిత్వా వైరస్యా దన్తిమాం తథా
హృత్సఙ్గాది రిహోచష్ట కవి రష్టా వితి స్థితిః.
మత్సాదృశ్యం లిఖన్తీతి పద్యేఽస్మి న్ప్రతిపాదితా
చక్షుఃప్రీతి రితి ప్రోక్తం నిరుత్తరకృతా న తత్.
చక్షుఃప్రీతి ర్భవే చ్చిత్రే ష్వదృష్టచరదర్శనాత్
యథా మాలవికారూప మగ్నిమిత్రస్య పశ్యతః.
ప్రోషితానాం చ భర్తౄణాం క్వ దృష్టాదృష్ట పూర్వతా
అథ తత్రాపి సన్దేహే స్వకలత్రాణి పృచ్ఛతు
కిం భర్తృప్రత్యభిజ్ఞా స్యా త్కిం వై దేశికభావనా
ప్రవాసా దాగతే ష్వన్తే న్నిత్యలం కలహై ర్వృథా.' ఇతి.

అబలా = దుర్బలయు, సన్న్య...రణమ్ - సన్న్యస్త = వదలఁబడిన-ఆభరణమ్ = భూషణములుగలదై (ఆతన్వి కృశించినందున కంకణహారాద్యాభరణములు ఆమెదేహమునుండి జాఱిపోయిన వని యర్థము), అసకృత్ = మాటిమాటికి, దుఃఖదుఃఖేన = దుఃఖప్రకారముగా, శయ్యోత్సఙ్గే - శయ్యా = పాన్పుయొక్క - ఉత్సఙ్గే = ఉపరిభాగమందు, నిహితమ్ = ఉంపఁబడిన, పేశలమ్ = మృదువయిన, గాత్రమ్ = శరీరమును, ధారయన్తీ = ధరించుచున్నదియునై, (ఇట అత్యంతాశక్తిచే మూర్ఛావస్థ సూచింపఁబడుచున్నది), సా = ఆనీచెలి, త్వామపి = నిన్నుఁగూడ, నవ జల మయమ్ = నూతన జల రూప మయిన, అస్రమ్ = బాష్పమును, అవశ్యమ్ = తప్పకుండ, మోచయిష్యతి = విడుచునట్లు చేయఁగలదు; (అట్లేగదా), ప్రాయేణ = తఱచుగా, ఆర్ద్రాన్తరాత్మా - ఆర్ద్ర = మృదువైన - అన్తరాత్మా = హృదయముగలవాఁడు (మేఘునిశరీరము లోపల ద్రవమయముగదా), సర్వః = ఎల్లవాఁడును, కరుణావృత్తిః - కరుణా = దయామయమయిన - వృత్తిః - అంతఃకరణవృత్తిగలవాఁడు, భవతి = అగును. కావున ఈయవసరములో నీవు త్వరగా పోయి అనంతరదశను అనఁగా మరణమును తప్పింపవలయును అని భావము.

తా.—నీచెలి కృశించినందున ఆభరణములు జాఱిపోఁగా నిరాభరణమైనతన మృదుదేహమును పలుమాఱు కష్టముతో శయనముమీఁద ఉంచి మూర్ఛితయై ప్రాణములతో నుండును. ఆస్థితిలో నున్నయాలతాంగిని చూడఁగానే నీకును కన్నీళ్లు గలుగును, ఏల యనఁగా-మృదుహృదయముగలవారి కెల్ల ఒరులదుఃఖమును చూచిన కరుణ గలుగును గదా. ఆమూర్ఛాదశ మాఱక యట్లే యుండునేని యంతిమదశ కలుగును గావున దానిని వారించుటకై నీవు త్వరగా పోవలయును.

వ.—'సన్న్యస్తాభరణమ్'—కార్శ్యముచే తొడవులు మానిన దని మల్లినాథసూరి వ్యాఖ్య, [అరతిచే ఆభరణములను రోసిన దని నేఁదలంచెద.] 'అబలా'-సహజముగానే దుర్బల, అందుమీఁద ఈవిరహము, కావున దీనిని భరించి బ్రతుకుట దుర్ఘటము. 'పేశలమ్' - శయనముకన్న ఆదేహమే మృదువు - శయనము ఆకోమలదేహమును కందఁజేయును,కనుక ఆతన్వి 'దుఃఖదుఃఖేన' - దుఃఖప్రకారముగా దేహమును శయనమం దుంచును; సదా కూర్చుండలేక నిలుచుండలేకయు శయనముపైఁ బడునేగాని శయనసౌఖ్యముకొఱకుఁ గాదని భావము. 'శయ్యోత్సఙ్గే' - నపుంసకలింగమయినశయన శబ్దమును చెప్పక స్త్రీలింగమయినశయ్యాశబ్దమును చెప్పుటచే - కష్టమువచ్చినక్కూఁతురు తనతల్లి (ఉత్సఙ్గ) యొడిలోఁ బడి మూర్ఛితురాలైనరీతిగా నని భావము. 'ధారయన్తీమ్' - అనుటచే మరల నన్నుఁ గూడునాశచే ప్రాణములు కాపాడుకొనుచు ఉండును గాని ప్రాణముమీఁదియాశచేతఁ గాదని భావము. 'త్వాం ముఞ్చసి' అనక 'త్వాం మోచయిష్యతి' అనుటచే ఆస్థితి చూపఱకు మిక్కిలి జాలి కలిగించుననియు, 'అవశ్యమ్' అనుటచే కఠిన చిత్తులకుఁగూడ జాలిపుట్టించును మృదుహృదయునికి నీకు జాలిపుట్టించుటయందు సందేహము లేనేలేదనియు, 'అస్రం మోచయిష్యతి' అనుటచే ఆవియోగినిని చూడఁగానే నీవు రాల్చువర్షబిందువులు బాష్పము లగునుగాని సామాన్యమయినచినుకులు గావనియు, భావము.

జానే సఖ్యాస్తవ మయి మనః సంభృతస్నేహ, మస్మా

దిత్థంభూతాం ప్రథమవిరహే తా మహం తర్కయామి,

వాచాలం మాం న ఖలు సుభగమ్మన్యభావః కరోతి

ప్రత్యక్షం తే నిఖిల మచిరాద్భ్రాత రుక్తం మయా యత్. 33.

న స్వీదృశీం దశా మాప న్నేతి కథం త్వయా నిశ్చిత మత ఆహ జాన ఇతి.—హే మేఘ, తవ సఖ్యా మనో మయి, సంభృతస్నేహం = సంచితానురాగం, జానే, అస్మాత్ = స్నేహజ్ఞానకారణాత్, ప్రథమవిరహే - ప్రథమగ్రహణం దుఃఖాతిశయ ద్యోతనార్థం, తాం = త్వత్సఖీమ్, ఇత్థంభూతాం = పూర్వోక్తావస్థా మాపన్నామ్,

అహం తర్కయామి. నను సుభగమానినా మేష స్వభావో య దాత్మని స్త్రీణా మనురాగప్రకటనం తత్రాహ వాచాల మితి.—సుభగ మాత్మానం మన్యత ఇతి సుభగమ్మన్యః * 'ఆత్మమానే ఖశ్చ' ఇతి ఖశ్ప్రత్యయః * 'అరుర్ద్విషత్' ఇత్యాదినా ముమాగమః-తస్య భావః-సుభగమ్మన్యభావః = సుభగమానిత్వం, మాం, వాచాలం = బహుభాషిణం, న కరోతి ఖలు, సౌన్దర్యాభిమానా న్నప్రలపామీ త్యర్థః + 'స్యాజ్జల్పాక స్తు వాచాలో వాచాటో బహుగర్హ్యవాక్' ఇత్యమరః * 'ఆలజాటచౌ బహుభాషిణి' ఇ త్యాలచ్ప్రత్యయః, కింతు హే భ్రాతః మయోక్తం యత్ 'ఆధిక్షామామ్' ఇత్యాది తత్, నిఖిలం = సర్వమ్, అచిరాత్ = శీఘ్రమేవ, తే = తవ, ప్రత్యక్షం భవిష్య తీతి శేషః.

ఇట్టిదశలో నుండునని నీ వెట్లు నిశ్చయించుకొందువు అను నాశంకకు చెప్పుచున్నాఁడు:—

(హే మేఘ = ఓయి మేఘుఁడా), తవ = నీయొక్క, సఖ్యాః = చెలియొక్క, మనః = మనస్సును, మయి = నాయందు, సంభృతస్నేహమ్ - సంభృత = నింపఁబడిన - స్నేహమ్ = చెలిమిగలదానినిగా, జానే = ఎఱుఁగుదును, అస్మాత్ = స్నేహజ్ఞానము నెడియీకారణమున, అహమ్ = నేను, ప్రథమవిరహే - ప్రథమ = మొదటిదయిన - విరహే = వియోగమందు (ప్రథమ మనుట దుఃఖాతిశయమును తెలుపుటకు), తామ్ = ఆనీచెలిని, ఇత్థంభూతామ్ = పూర్వోక్తమయినయవస్థలో నుండుదానినిగా, తర్కయామి = ఊహించెదను. తమ్ము స్త్రీలు కామించిరని ప్రకటించికొనుట అందగాండ్ర మని తలంచుకొను కాముకులకు స్వభావము - అనునందులకు చెప్పుచున్నాఁడు —సుభగమ్మన్యభావః = సుందరమానిత్వము - అనఁగా తన్ను తాను అందగానినిగా తలంచుకొనుగుణము, మామ్ = నన్ను, వాచాలమ్ = మిక్కిలిమాటలాడువానినిగా, నకరోతిఖలు = చేయదుగదా, నేను సుందరుఁడను అను నభిమానముచేత నిట్లు వదరుట గాదు-అని యర్థము, (మఱియేమనిన), భ్రాతః = తమ్ముఁడా, యత్ = ఏది, మయా = నాచే, ఉక్తమ్ = చెప్పఁబడినదో (తత్ = అది), అఖిలమ్ = సమస్తమును (ఆధిక్షామా మిత్యాదిగా చెప్పఁబడినవెల్లను), అచిరాత్ = శీఘ్రముగానే, తే = నీకు, ప్రత్యక్షమ్ = ప్రత్యక్షము, (భవిష్యతి = అగును).

తా.—నాప్రియ యిట్టియవస్థలో నుండునని యెట్లు ఎఱుంగుదు ననఁగా - ఆప్రియకు నాయం దత్యంతానురాగ మని నాకు తెలియును, ఇదియు ప్రథమవిరహము, ప్రథమవిరహమున దుఃఖము అధికము గదా - ఈకారణములంబట్టి నేను ఆరమణిస్థితి పైఁజెప్పినయ ట్లుండునని యూహించుచున్నాను. అందగాండ్ర మని తలంచుకొను కాముకులు తమ్ము స్త్రీలు కామించినట్లు చెప్పుకొనుట సహజమే

అయినను నేను ఆతరగతివాఁడను గాను, త్వరగానే నీవే పోయి నేను చెప్పినయ వర్ణను ప్రత్యక్షముగాఁ జూడఁగలవు.

వ.—యక్షుఁడు 'మమ భార్యా' అనుటకు లజ్జించి 'తవ సఖీ' అనుట. 'భ్రాతః' - బంధుకృత్యము చేయుచున్నాఁడుగావునను, మైత్రీవిశేషముకొఱకును, తల్లిని జూచునట్లు నిశ్శంకముగా ఆమెను జూడవచ్చుననియు, ఆమె తల్లియంబోలె గౌరవింపఁదగిన పతివ్రతయనియు సూచించుటకును, 'తమ్ముఁడా' అని పిలుచుట.

రుద్ధాపాఙ్గప్రసర మలకై రఞ్జనస్నేహశూన్యం
ప్రత్యాదేశా దపి చ మధునో విస్మృతభ్రూవిలాసం
త్వ య్యాసన్నే నయన ముపరిస్పన్ది శఙ్కే మృగాక్ష్యాః
మీనక్షోభా చ్చలకువలయ శ్రీతులా మేష్యతీతి. 34.

రుద్ధేతి.—అలకైః, రుద్ధా అపాఙ్గయోః ప్రసరా యస్య త త్తథోక్తమ్, అఞ్జనేన స్నేహః (స్నైగ్ధ్యం) తేన శూన్యమ్, అపిచ=కించ, మధునో=మద్యస్య, ప్రత్యాదేశాత్ =నిరాకరణాత్ - పరిత్యాగా దిత్యర్థః + ప్రత్యాదేశో నిరాకృతిః' ఇత్యమరః, విస్మృతో - భ్రూవిలాసో =భ్రూభఙ్గో యేన తత్, నయనస్య రుద్ధాపాఙ్గప్రసరత్వాదికం విరహసముత్పన్న మితి భావః, త్వ య్యాసన్నే సతి - స్వకుశలవార్తాశంసి నీతి శేషః, ఉపరి =ఊర్ధ్వభాగే - స్పన్దతే = స్ఫురతి - ఇత్యుపరిస్పన్ది, తథా చ నిమిత్తనిదానే 'స్పన్దా న్మూర్ధ్ని చ్ఛత్త్రలాభం । లలాటె పట్టాసనం సుకమ్ । ఇష్టప్రాప్తిం దృశోరూర్ధ్వ । మపాఙ్గె హాని మాదిశేత్' ఇతి, మృగాక్ష్యాః = త్వత్సఖ్యాః, నయనం-వామమితి శేషః । 'వామభాగ స్తు నారీణాం పుంసాం శ్రేష్ఠస్తు దక్షిణః । దానే దేవాదిపూజాయాం స్పన్దేఽలంకరణేఽపిచ' ఇతి స్త్రీణాం వామభాగప్రాశస్త్యాత్, మీనక్షోభాత్ =మీనచలనాత్ చలస్య కువలయస్య - శ్రియా = శోభయా - తులాం = సాదృశ్యమ్, ఏష్య తీతి, శఙ్కే = తర్కయామి* 'తుల్యార్థైరతులోపమాభ్యాం తృతీ యాన్యతరస్యామ్' ఇత్యత్ర సదృశపర్యాయస్య తులాశబ్దస్య ప్రతిషేధా దత్ర చ సాదృశ్యవాచిత్వా త్తద్యోగేఽపి తృతీయా.

అలకైః =ముంగురులచేత, రుద్ధాపాఙ్గప్రసరమ్ - రుద్ధ = అడ్డగింపఁబడిన-అపాఙ్గ =కడగంటియొక్క - ప్రసరమ్ = వ్యాపించుటగలది, అఞ్జనస్నేహశూన్యమ్ - అఞ్జన = కాటుకచేతనగు - స్నేహ = జిడ్డుచేత - శూన్యమ్ = విరహితమును, అపిచ = మఱియు, మధునః = మద్యముయొక్క, ప్రత్యాదేశాత్ = మానుకొనుటచేత (అనఁగా మద్యము త్రాగుటను మానినందున), విస్మృతభ్రూవిలాసమ్-విస్మృత

= మఱవఁబడిన - భ్రూవిలాసమ్ = బొమవిలాసముః గలదియు, త్వయి ఆసన్నే (సతి) = నీవు సమీపగతుఁడవు (అగుచుండఁగా)-అనఁగా నాకుశలవార్తనుచెప్ప నుండఁగా, ఉపరిస్పన్ది - ఉపరి = ఊర్ధ్వభాగమునందు - స్పన్ది = అదరుచున్న దియు, (అయిన), మృగాక్ష్యాః నయనమ్ = ఆలేడికంటియొక్క (ఎడమ) కన్ను (ఊర్ధ్వభాగమున కన్ను అదరిన ఇష్టప్రాప్తి కలుగును - స్త్రీలకు ఎడమపార్శ్వము అదరుట ప్రశస్తము), మీనక్షోభాత్ - మీన = మత్స్యములయొక్క - క్షోభాత్ = కలఁతవలన, చల...లామ్ - చల = కదలుచున్న - కువలయ = కలువలయొక్క శ్రీ = శోభతో - తులామ్ = సామ్యమును, ఏష్యతి ఇతి = పొందును అని, శఙ్కే = ఊహించెదను.

తా.—కేశసంస్కారము లేనందున నాప్రేయసి యెడమకంటి ప్రక్కను ముంగురులు వ్రేలుచుండును. వానియడ్డుచే అకంటినుండి క్రేవచూపులు ప్రసరింపకుండును, ఆకంట కాటుకయుండదు. మఱియు విరహము సంభవించినప్పటినుండి మద్యసేవ మానినది గావున మద్యపానమువలనఁ గలుగునదైన బొమవిభ్రమములు ఇప్పుడు ఆనయనమున బొత్తిగా నుండవు. మఱియు ఆవామనయనము నాక్షేమవార్తను నీవు చెప్పఁబోవునప్పుడు ఇష్టప్రాప్తిసూచకశకునముగా ఉపరిభాగమందు అదరును. లేడికన్నులవంటికన్నులుగలదైననాప్రియయొక్క యాయెడమకన్ను ఆస్థితిలో ఎట్లుండు నని తలంతు ననఁగా క్రింద నీళ్లలో మత్స్యములు కలఁతపెట్టఁగా పైని చలించుచున్నకలువవలె శోభిలుచుండు నని తలంచెదను.

వ.—'అలకైః రుద్ధ'-అనుటచే కేశసంస్కారము లేదనియు, 'స్నేహ' అనుటచే కాటుక యుండదు సరియేగదా దానిజిడ్డయినను ఉండదనియు, కాటుకమాని ఎనిమిదిమాసములు అగు ననియు, 'విస్మృత' - మఱచియేపోయిన దనుటచే - భ్రూవిలాసములు మద్యసేవవలనఁ గలుగునుగాన - మద్యసేవ మాని ఎనిమిదిమాసములు అగునుగావునను-భ్రూవిలాసములు మాని అప్పటికి బహుకాల మగుననియు భావము. అక్షివర్ణన ప్రస్తుతము గావున 'మృగాక్ష్యాః' అన్నాఁడు.

వామ శ్చాస్యాః కరరుహపదై ర్ముచ్యమానో మదీయై
ర్ముక్తాజాలం చిరపరిచితం త్యాజితో దైవగత్యా
సంభోగాన్తే మమ సముచితో హస్తసంవాహనానాం
యాస్య త్యూరుః సరసకదళీ స్తమ్భగౌర శ్చలత్వమ్. 35.

వామఇతి.—మదీయైః, కరరుహపదైః=నఖపదైః + 'పునర్భవఃకరరుహో నఖోఽస్త్రీ నఖరోఽస్త్రియామ్' ఇత్యమరః, ముచ్యమానః = పరిహీయమాణః,

నఖాఙ్కరహిత ఇత్యర్థః-ఊర్వోర్న్నఖపదాస్పదత్వం తు రతిరహస్యే 'కణ్ఠ కుక్షి కుచ పార్శ్వ భుజోరః శ్రోణి సక్థిషు నఖాస్పదమాహుః' ఇతి, చిరపరిచితం=చిరాభ్యస్తం, ముక్తాజాలం = మౌక్తికసరమయం కటిభూషణం, దైవగత్యా = దైవవశేన, త్యాజితః - సమ్ప్రతి నఖపదోష్మాభావేన శీతోపచారస్య తస్య వైయర్థ్యాదితి భావః * త్యజతేర్ణ్యన్తాత్ కర్మణి క్తః * 'ద్వికర్మసు పచాదీనాం చోపసఙ్ఖ్యానమిష్యతే' ఇతి పచాదిత్వాద్ద్వికర్మకత్వం, సంభోగాన్తే మమ, హస్తసంవాహనానాం = హస్తేన మర్దనానాం + 'సంవాహనం మర్దనం స్యాత్' ఇత్యమరః, సముచితః = యోగ్యః, సరస ఇతి యః పరిపక్వో న శుష్కశ్చ స వివక్షితః-తత్రైవ పాణ్డిమసమ్భవాత్-స చాసౌ కదలీస్తమ్భశ్చ స ఇవ - గౌరః=పాణ్డురః + 'గౌరః శరీరే సిద్ధార్థే శుక్లే పీతేఽరుణేఽపి చ' ఇతి మాలతీమాలాయామ్, అస్యాః=ప్రియాయా వామ ఊరుః, చలత్వం = స్పన్దనం, యాస్యతి = ప్రాప్స్యతి 'ఊరోః స్పన్దాద్రతిం విద్యాద్దూర్వోః ప్రాప్తిం సువాససః' ఇతి నిమిత్తనిదానే.

మదీయైః = నావైన, కరరుహ పదైః = గోళ్ల చిహ్నములచేత (నఖక్షతములచేత), ముచ్యమానః = విడువఁబడుచున్నదియు (నఖాంకములులేనిదియని యర్థము), చిరపరిచితమ్ = చిరకాలము అలవాటుపడిన, ముక్తాజాలమ్ = ముత్తెపుసరులుగానుండు కటియలంకారమును, దైవగత్యా = దైవవశమున, త్యాజితః = వదలివేయునట్లు చేయఁబడినదియు, (ఇప్పుడు నఖక్షతముల వేఁడి లేనందున శీతోపచారమయినయాముక్తాజాలము నిష్ప్రయోజనముగావున దానిని ఇపుడు ధరించుట లేదని భావము), సంభోగాన్తే - సంభోగ = సురతక్రీడయొక్క-అన్తే = అవసానమందు, మమ = నాయొక్క, హస్తసంవాహనానాం - హస్త = చేతితో - సంవాహనానాం = ఒత్తుటలకు, సముచితః = అలవాటైనదియు, సరసగౌరః - సరస = పరిపక్వమై యెండకయున్న- కదళీస్తమ్భ = అరఁటికంబమువలె- గౌరః = తెల్లనిదియు, (ఐన), అస్యాః = ప్రేయసియొక్క, వామః ఊరుః = ఎడమతొడ, చలత్వమ్ = అదరుటను, యాస్యతి=పొందఁగలదు, అనఁగా ఎడమతొడ యదరు ననుట. ఎడమతొడ యదరుట రతిలాభమును సూచించును.

తా.—పూర్వము సురతక్రీడలయందు నేను ఆప్రేయసితొడయందు నఖక్షతములు చేయుచుంటిని, వానివలని వేఁడిని పోఁగొట్టుకొనుటకు ప్రియ ముక్తాసరమయమయిన చల్లనికటిభూషణమును సదా ధరించుచుండినది. ఆతొడను సంభోగాంతమందు నేను నాహస్తముతో పూర్వము ఒత్తుదును. ఇప్పుడు దైవవశమున మాకు వియోగము కలుగఁగా ఆయూరువునందు ఆనఖక్షతములు లేవు, తదర్థమైనముక్తాజాలంబును లేదు, ఆయొత్తుటయు లేదు, చక్కఁగా నెదిగిన పై శోషిల్లకయున్న

యరఁటికంబములవలె తెల్లగా నుండునట్టియాయెడమయూరువు నాక్షేమమును నీవు తెలుపునప్పుడు రతిలాభశకునముగా అదరును.

ప.—'వామః'- స్త్రీలకు ఎడమయూరువు అదరుట శుభముగాని కుడిది యదరుట శుభముకాదు. 'జాలక్'-జాలము గానియెడల ఊరువులయందలి నఖక్షతములకు తగులునట్లు ధరించుట శక్యముగాదు. 'చిరపరిచితమ్'-చిరకాలమిత్రమునుంబోలె జాలమును వదలుట అతిదుఃఖకర మనియు, వదలకయే యుండరాదాయనిన, 'దైవగత్యా'- దైవకృతమై అనివార్యమయిన వియోగమువలన వదలుట అనియు, 'త్యాజితః' అని ణిజంతప్రయోగముచే ఊరువుచేఁ దనకిష్టముకానిముక్తాజాలత్యాగమును దైవగతి బలాత్కారమున చేయించినదనియు,భావము. 'హస్త' అనుట ప్రీత్యతిశయమును ద్యోతనసేయుచు 'సరసకదళీస్తమ్భగౌర'మై నేత్రోత్సవ మిడునట్టి యాయూరువులను ఒత్తుటకు యక్షుఁడు తానే యభిలషించుచుండెనని తెలుపుచున్నది. 'సంవాహనానామ్' అని బహువచనము బహుప్రకారములను సూచించుచున్నది; మఱియు, ఆమె వలదన్నను ఇతఁడే మరల మరల ఒత్తుచుండె ననియుందెలుపుచున్నది. 'సరస' అనుట పరిపక్వతను తెలుపును, పరిపక్వమయినదానియందే విశేషము జలముండును; 'స్తమ్భ' అనుట ఏపుగా ఎదుగుటను తెలుపును; ఏపుగా ఎదిగి పరిపక్వమయినయరఁటియందుఁగదా గౌరత్వ ముండును, 'గౌరః'-ఎప్పుడును వస్త్రావృతమై యుండుటచే ఊరువులు గౌరముగా నుండును; మఱియు నిపుడు విరహపాండిమచే సహజమయిన గౌరత్వము హెచ్చియుండును, గావున కేవలకదళిని ఉపమగా చెప్పక 'సరసకదళీస్తంభము'ను చెప్పినాఁడు.

వి.—కొందఱు వ్యాఖ్యాతలు 'సరసకదళీగర్భగౌరః' అని పఠించిరి; కొందఱు ఆపాఠమే శ్రేయమని తలంచిరి. కదళియొక్క పైపట్టలు పసరుగా నుండుటవలన ఊరువులకు ఉపమానములు గామిచే పైపట్ట లూడ్చినకదళియే లక్షణచే లభించుచున్నది. మఱియు సరసవిశేషణము అట్టిదానినే సూచించుచున్నది. కావున 'గర్భ' అను పాఠముకన్న పుష్టి మొదలయిన యితరధర్మములను సూచించుటచే 'స్తమ్భ' అనుపాఠమే శ్రేయము.

తస్మిన్కాలే జలద యది సా లబ్ధనిద్రాసుఖా స్యా
దన్వాస్యైనాం స్తనితవిముఖో యామమాత్రం సహస్వ,
మాభూదస్యాః ప్రణయిని మయి స్వప్నలబ్ధే కథంచిత్
సద్యఃకణ్ఠచ్యుతభుజలతాగ్రన్థి గాఢోపగూఢమ్. 36.

తస్మిన్నితి.— హే జలద, తస్మిన్కాలే = త్వదుపసర్పణకాలే, సా = మత్ప్రియా, లబ్ధం నిద్రాసుఖం యయా తాదృశీ - స్యాద్యది = స్యాచ్చేత్, ఏనాం = నిద్రాణామ్, అన్వాస్య = పశ్చాదాసిత్వేత్యర్థః * ఉపసర్గవశా త్సకర్మకత్వమ్, స్తనితవిముఖః = గర్జితపరాఙ్ముఖః - నిశ్శబ్ద స్సన్ - అన్యథా నిద్రాభఙ్గః స్యా దితి భావః, యామమాత్రం = ప్రహరమాత్రం + 'ద్వౌ యామ ప్రహరౌ సమౌ' ఇత్యమరః, సహస్వ = ప్రతీక్షస్వ, శక్తయో రేకవారసురతస్య యామావధికత్వా త్స్వప్నేఽపి తథా భవితవ్య మిత్యభిప్రాయః - తథాచ రతిరహస్యే + 'ఏకవారావధి ర్యామో రతస్య పరమో మతః।చణ్డశక్తిమతో ర్యూనో రుద్భటక్రమవర్తినోః' ఇతి; యామసహనస్య ప్రయోజన మాహ మానూ దితి - అస్యాః = ప్రియాయాః, ప్రణయిని = ప్రేయసి, మయి, కథంచిత్ = కృచ్ఛ్రేణ, స్వప్నలబ్ధే సతి, గాఢోపగూఢం = గాఢాలిఙ్గనం * నపుంసకే భావే క్తః, సద్యః = తత్క్షణం, - కణ్ఠాత్ - చ్యుతః = స్రస్తః - భుజలతయోః - గ్రన్థిః = బన్ధో - యస్య త త్తథోక్తం, మాభూత్ = మాస్తు, కథంచి ల్లబ్ధ స్యాలిఙ్గనస్య విఘాతో మాభూదిత్యర్థః; న చాత్ర ఎద్రోక్తిః 'తా మున్నిద్రా మి'తి పూర్వోక్తేన నిద్రాచ్ఛేదేన విరుధ్యతే - పునః సప్తమాద్యవస్థాసు పాక్షికనిద్రాసంభవాత్ - తథాచ రసరత్నాకరే + 'అశక్తి రోదనం నిద్రా నిర్లజ్జానర్థవాగ్భ్రమః। సప్తమాదిషు జాయన్తే దశాభేదేన వా శుచా' ఇతి.

జలద = మేఘుఁడా, తస్మిన్కాలే=ఆసమయమందు (నీవు సమీపించుసమయమున), సా = ఆనాప్రియతమ, లబ్ధ...సుఖా—లబ్ధ = పొందఁబడిన - నిద్రా = నిద్రచేనయిన - సుఖా = సుఖముకలది, స్యాత్ యది = అగునేని, ఏనామ్ = అచెలిని, అన్వాస్య=కనుపెట్టుకొనియుండి, స్త ... ఖః-స్తనిత = ఉఱుమునకు - విముఖః = పరాఙ్ముఖుఁడవై - ఉఱుముక - శబ్దము చేసిన నిద్రాభంగ మగు నని భావము), యామమాత్రమ్ = జాముసేపుమాత్రము, సహస్వ = ఎదురుచూచుచుండుము, (శక్తిగలవారికి ఒకమాఱు సురతము యామకాలము పట్టును-స్వప్నమందును అట్లే అగునని భావము,) జాము ఎదురుచూచుటకు ఫలమును చెప్పుచున్నాఁడు:— అస్యాః = ప్రియకు, ప్రణయిని = ప్రియుఁడనయిన, మయి = నేను, కథంచిత్ = ఎట్టకేలకు, స్వప్నలబ్ధే సతి—స్వప్న = కలలో - లబ్ధే ఇతి = దొరకినవాఁడను కాఁగా, గాఢోపగూఢమ్ - గాఢ = దృఢమయిన . ఉపగూఢమ్ = కవుఁగిలి, సద్యః = తత్క్షణమే, కణ్ఠ ... గ్రన్థి — కణ్ఠ = మెడనుండి - చ్యుత = జాఱినదైన - భుజలతా = తీఁగలవంటిభుజములయొక్క - గ్రన్థి = ముడిగలది, మా

భూత్ = కాకుండునుగాక; ఎట్టకేలకు లభించినయాలింగనమునకు సద్యోవిఘాతము కాకుండునుగాక యని యర్థము.

తా.—మేఘుఁడా, నీవు పోయి చూచుసమయమున నాప్రియకు నిద్రాసుఖము లభించియుండెనేని నీవు ఉఱుమక నిశ్శబ్దుఁడవై నిద్రాభంగముసేయక జాముసేపుమాత్రము కనుపెట్టుకొని యుండుము. ఏలయన, ఎట్టకేలకు సఖికి నిద్రపట్టి నేను కలలో లభించి అప్పుడే తీఁగలవంటి తనభుజములతో నాకంఠమును బిగువుగా కవుంగలించుకొని యుండఁగా తత్క్షణమే ఆయాలింగనమునకు విఘాతము కలుగకుండునుగాక.

'జలధర' యనక నీరిచ్చువాఁడా యని యర్థముగునట్లు 'జలద' యనుట ఉపకారిత్వమును సూచించును; లోకోపకారివి గావున నిన్ను యాచించెద ననియు, నీవు నాకోరిక చేసెదవనియు భావము. 'లబ్ధ' అనుటచే నిద్ర పట్టుట అరుదని తెలియుచున్నది. 'స్తనితవిముఖ'త నిద్రాభంగము కాకుండుటకు. 'యామమాత్రమ్' - జాము సేపు కనుపెట్టుటకు కారణము టీకలోనే చెప్పఁబడియున్నది. అస్వప్నము అనిద్రలో ఎప్పుడు వచ్చునో యని శంక యేని - నిరంతరచింతావశమున మొదటనే వచ్చునుగావున నిరీక్షించుట బహుశః సఫలమే యగును. ఆసమయమున నిద్ర వచ్చునని యూహించుట యేల యనఁగా - మేఘముమీఁది చల్లగాలిచే నిద్ర కలుగుట సాధారణమే, అత్యంతము బడలియున్నయబలకు కలుగుట మఱియు ఉపపన్నముగా నున్నది. 'ప్రణయిని' - ప్రణయినిగాన నిరంతరము చిరకాంక్షితుఁడ ననియు అట్టి నాతోడిసమాగమమునకు భంగముచేయుట క్రూరకృత్యమనియు భావము. 'కథంచిత్'-అనుటచే నిద్రపట్టుట అరుదనియు, 'లతా' అనుటచే ముడివేయుటకు అనుకూల మనియు, కనుకనే 'గ్రంథి'-ముడివేయు ననియు అనఁగా తన్నువిడిచి మఱి పోకుండునట్లు నామెడకు తన్ను కట్టివేసికొను ననియు భావము.

వి.—కొందఱు వ్యాఖ్యాతలు 'యామమాత్రమ్' అనుచో పద్మినీజాతి స్త్రీయొక్క- నిద్ర జాముసేపే యనియు, అందుచే జాముసేపుమాత్రమే కనుపెట్టు మనుట యనియు వివరించినారు.

తా ముత్థాప్య స్వజలకణికాశీతలే నానిలేన
ప్రత్యాశ్వస్తాం సమ మభినవై ర్జాలకై ర్మాలతీనామ్
విద్యుద్గర్భః స్తిమితనయనాం త్వత్సనాథే గవాక్షే
వక్తుం ధీరః స్తనితవచనై ర్మానినీం ప్రక్రమేథాః 37.

తామితి.—తాం = ప్రియాం, స్వస్య - జలకణికాభిః = జలబిన్దుభిః - శీతలేనానిలేన, ఉత్థాప్య = ప్రబోధ్య, ఏతేన తస్యాః ప్రభుత్వాద్వ్యజనానిలసమాధిర్వ్యజ్యతే-యథాహ భోజరాజః 'మృదుభిర్మ్మర్దనైః పాదే శీతలైర్వ్యజనైస్తనౌ । శ్రుతౌ చ మధురైర్గీతైర్నిద్రాతో బోధయేత్ప్రభుమ్' ఇతి, అభినవైః = నూతనైః, మాలతీనాం జాలకైః సమం = జాతికుట్మలైస్సహ + 'సుమనా మాలతీ జాతిః' ఇతి 'సాకం సత్రా సమం సహ' ఇతి + 'క్షారకో జాలకం క్లీబే కలికా కోరకోఽస్త్రియామ్' ఇతి చామరః, ప్రత్యాశ్వస్తాం - శిశిరానిలసంపర్కాత్పునరుజ్జీవితామిత్యర్థః * శ్వసేః కర్తరి క్తః * 'ఆదితశ్చ' ఇతి చకారాదిట్ప్రతిషేధః, ఏతేనాస్యాః కుసుమసౌకుమార్యం గమ్యతే, త్వత్సనాథే = త్వత్సహితే + 'సనాథం సప్రభం ప్రాహుః సహితే చిత్తతాపిని' ఇతి శబ్దార్ణవే గవాక్షే, స్తిమితనయనాం = కోఽసావితి విస్మయాన్నిశ్చలనేత్రాం, మానినీం = మనస్వినీమ్ - అనౌచిత్యాసహిష్ణుమిత్యర్థః విద్యుద్గర్భోఽన్తస్థో యస్య స విద్యుద్గర్భః-అన్తర్లీనవిద్యుత్క ఇత్యర్థః + 'గర్భోఽపవరకేఽన్నేఽగ్నౌ సుతే పవనసంకటే । కుక్షిస్థజన్తౌ చ' ఇతి యాదవః - దృష్టిప్రతిఘాతేన వక్తుర్ముఖావలోకనప్రతిబన్ధకత్వాన్నవిద్యోతితవ్యమితిభావః, ధీరో = ధృష్టస్సన్ - అన్యథా స్ఖలద్వాదిత్వేన అనాశ్వాసనప్రసఙ్గాదితి భావః, స్తనితవచనైః - స్తనితాన్యేవ వచనాని తైర్వక్తుం, ప్రక్రమేథాః = ఉపక్రమస్వ * విధ్యర్థే లిఙ్ * 'ప్రోపాభ్యాం సమర్థాభ్యామ్' ఇత్యాత్మనేపదమ్.

తామ్ = ప్రియను, స్వజ...లేన - స్వ = నీయొక్క - జలకణికా = నీటిబిందువులచేత - శీతలేన చల్లనిదైన, అనిలేన = గాలిచేత, ఉత్థాప్య = మేలుకొలిపి, (దీనిచేత ఆమె ప్రభువుగావున వీవనలగాలితో మేలుకొలుపుట సూచింపఁబడుచున్నది), అభినవైః = క్రొత్తలయిన, మాలతీనాం జాలకైః సమమ్ = జాజిమొగ్గలతోఁ గూడ, ప్రత్యశ్వస్తామ్ = చల్లగాలి తగులుటచేత మఱల ఉజ్జీవింపఁబడినదియు, (జాజిమొగ్గలతోఁగూడ ననుటచే ఆమె పువ్వువలె సుకుమారమయినదని తెలుపఁబడుచున్నది), త్వత్ సనాథే - త్వత్ = నీతో - సనాథే = కూడుకొన్నదయిన, గవాక్షే = కిటికీలో, స్తిమితనయనామ్ - స్తిమిత = ఎవ రితఁడు అని ఆశ్చర్యముచేత) నిశ్చలమైన - నయనామ్ = కన్నులుగలదియు, (అగు), మానినీమ్ = అనౌచిత్యము నోర్వని నాప్రియభామను, విద్యుద్గర్భః—విద్యుత్ = మెఱుపు - గర్భః = లోపలఁగలవాఁడవై (మెఱుపుఁదీఁగను లోపల అణఁచుకొని యని యర్థము-మెఱసినయెడల దృష్టి ప్రతిహతమై మాటలాడువారిముఖము అగపడక పోవును గాక మెఱయఁగూడదని భావము), ధీరః = దిట్టతనముకలవాఁడవై (అటు గాక తడఁబడుచు పలికిన ఊరడింపు గలుగదని భావము). స్తనితవచనైః - స్తనిత = ఉఱుములే అనెడు -

వచనైః = మాటలచేత, వక్తుమ్ = సంభాషించుటకు, ప్రక్రమేథాః = ఆరంభింపుము.

తా.—ఆకోమలి యుత్కృష్టప్రకృతిగాన ప్రభువులను విసనకఱ్ఱలచల్లగాలిచే నిద్రలేపునట్లు ఆకొమ్మను నీవు నీచినుకులచే తడసి చల్లనైనగాలితో నిద్రలేపుము. అట్టి నీచల్లగాలిచే జాజిమొగ్గలును వానివలెనే ఆసుకుమారియు నేదదేఱిన పిమ్మట సందేశమును ఆచెలువకు చెప్పనారంభింపుము. అట్లు సందేశమును చెప్పసమయమందు నీవు కూర్చుండుకిటికీపైపు అపూర్వపురుషుఁడవు నీవెవరవో అని ఆయువిద నిశ్చలనేత్రములతో చూచుచుండును. నీవును మెఱుమక మెఱపును నీలోపలనే నిలుపుకొని దిట్టఁడవుగా నీయుఱుములనెడి మాటలచే నామానవతితో నాసందేశమును చెప్పుము.

వ.—'సజలకణికాశీతలే నానిలేన' - అనుట యక్షసుందరియొక్క ప్రాభవమును సూచించుచున్నది. ఉఱిమి యడావడి చేసిన భయపడును అపాయముగలుగు నని భావము. 'ప్రత్యాశ్వస్తామ్' - చల్లగాలిచే బడలికతీఱిన సందేశమును వినుటకు తగినస్థితికి వచ్చునని భావము. 'మాలతీనామ్' - జాజిమొగ్గలతోఁగూడ ననుటచే ఈమె వానివలె కోమలమయిన దనియు, మేఘముమీఁదినుండి వీచెడిశిశిరానిలమునకు జాజి యెంత రెక్కొనునో ఈమెయు అంత నేదదేఱుననియు భావము 'జాలకైః' నిండారవిరిసిన జాజిపువ్వు లయిన శిశిరానిలమునకు మఱి పుష్టిని పొందనేరవు సరిగదా, రాలిపోయినను పోవును గావునను, మొగ్గలయిన పుష్టిని పరిమళాతిశయమును పొందునుగావునను, మొగ్గలను చెప్పినాఁడు. యక్షవరారోహకు ఎపుడును ఎలజివ్వనంపుసౌభాగ్యమే, విరహఖేదమందు ఒడలిసంస్కారములు అలంకారములును లేమిచేత ఆసౌభాగ్యము ముకుళితమై యుండును, మేఘునివార్తచే అఖేద మెడలఁగానే వెండియు విజృంభింపఁదొడఁగును. మొగ్గయు చినుకులకు రెక్కొని యనంతరము వికసిల్లి నెత్తావులు వెదచల్ల సాగును. యక్షికి విరహముచే కార్శ్యమును పొండిమయు, జాజిమొగ్గకు వికసిల్లమిచే నయినసన్నఁదనమును నైసర్గికమయిన తెల్లఁదనమును, గలవు. జాతి వర్షేతరర్తువులం బూవదు, అది ఆశ్వాసనమునకు మేఘైకశరణము, యక్షియు యక్షునితలంపున సందేశరూపాశ్వాసమునకు మేఘైకశరణ. ఇట్టి నీసామ్యమెల్ల తుల్యయోగితావిధముచేత కవి సూచించినాఁడు. సమయమునకు నీచలువలేనియెడల జాజిమొగ్గ ఏప్రకారము వాడి యెండిపోవునో, ఆప్రకారమే కాంతయు ఆసమయమునకు నీవు ఆయాసము తీర్పనియెడల గ్రుక్కికథావశిష్టయగు ననియు భావము. 'అభినవైః' —ఎదిగిన మొగ్గలు వానలేమిని కొంతవఱకు సహింపఁగలవు - కేవలము లేతమొగ్గలయిన వఱపును సహింప

క్క మూడిపోవును-అనియు, ఆమెస్థితి యిట్టిలేఁతమొగ్గలవంటి దనియు, తెలుపుటకు ఖక్కిలి లేఁతమొగ్గలను జెప్పినాఁడు. 'విద్యుద్గర్భః'—మెఱుపుఁదీఁగను ఇటునటు మెఱయనీయక నీలోనే యుంచుకొనుము అనుట యేలయనఁగా, మెఱసినయెడల ఆమెకన్నులు చీకటిగ్రమ్మి భయమై ఇతనిముఖమును జూడలేక సందేశమును విను టయే సంభవింపదు. మెఱపు బొత్తిగా లేకయే పోయినను చీకటిచేతనే ఇతని మొగ మగపడక ఇతఁ డెవరో తెలియక సందేహభయములు కలిగి సందేశము విను టయు తెలిసికొనుటయు సంభవింపవు. మెఱపు కదలక లోపల నుండిన వెలుతురుం డును, ఇతనిమొగ మగపడును, ఇతఁ డెవరో తెలియును, కార్యము నెఱవేఱును. విద్యుద్గర్భుఁడుగావున వెలుతు రుండుటచేత ఇతఁడు కంటి కగపడఁగా ఇతఁ డెవరో యని యామె 'స్తిమితనయనామ్'—నిశ్చలనేత్రములతో చూచును. 'మానినీమ్'— మానవంతురాలు కావున తనభర్త ప్రవాసమం దుండ పరపురుషుఁడు రాత్రివేళ ఒంటిపాటున గవాక్షాదిమార్గముల తన్ను సమీపించి తనతో సంభాషించుటయను నను చితవ్యవహారమును సహింపదు. మఱి తనభర్తనుండియే నిజమైనసందేశము తెచ్చిన భర్తృమిత్రుఁ డని తెలిసిన, సహించును. ఆనమ్మకము సందేశహరుఁ డైనమేఘుఁడు తబ్బిబ్బుమాటలుగా పలుకునేని గలుగదు, మహానర్థము గలుగును. కావున 'ధీరః'— దిట్టతనముతో భాషింపుమని, భావము. గర్జిత నిర్ఘోషాది శబ్దవర్ణములు కఠోర మయినమహాధ్వనిని సూచించునట్లే మృదులలితవర్ణకలితమయిన స్తనితశబ్దము ఉఱు మును తెలుపునది యైనను ఇట ప్రకరణానురోధముగా మృదుధ్వనిగలయుఱుమునే బుద్ధిస్థము చేయుచున్నది. కనుక ఆమె బెదరునట్లు బడబడమను నుఱుములుగా భాషింపక మెల్లనివి గంభీరములు మృదువులు నయినయుఱుములుగా (ఉత్తరశ్లోక మునఁ జెప్పఁబడిన మంద్రస్నిగ్ధధ్వనులతో) భాషింపుము అని కవిహృదయము.

వి.—ఇచట కొందఱు వ్యాఖ్యాతలు 'విద్యుద్గర్భః' అనుచో పరపురుషభాషణ దోషమును నివారించుటకై '(విద్యుత్'-మెఱపుఁదీఁగ యనెడునీభార్య 'గర్భః'—'మీ యిరువుర నడుమను గలవాఁడవై' యని వివరించినారు. ఆపక్షమున 'పశ్య సాధ్వీం నిశీథే' అని పూర్వోక్తము విరోధించును, నిష్ఫలమును అగును. కావున పెద్దిభట్టుగా రు ఆవ్యాఖ్యను నిరసించి ఈవిశేషణమునకు అన్యథాప్రయోజనము చూపినారు.

భర్తు ర్మిత్రం ప్రియ మవిధవే విద్ధి మా మమ్బువాహం
తత్సందేశై ర్హృదయనిహితై రాగతం త్వత్సమీపమ్
యో బృన్దాని త్వరయతి పథి శ్రామ్యతాం ప్రోషితానాం
మన్ద్రస్నిగ్ధై ర్ధ్వనిభి రబలావేణిమోక్షోత్సుకాని. 38.

సమ్ప్రతి దూతస్య శ్రోతృజనాభిముఖీకరణచాతురీ ముపదిశతి - భర్తురితి.— విధవా గతభర్తృకా న భవతీతి - అవిధవే = సభర్తృకే - అనేన భర్తృజీవన సూచనా దనిష్టాగమశఙ్కాం నిరస్యతి, మాం, భర్తుః = తవపత్యుః, ప్రియం మిత్రం = ప్రియసుహృదం, తత్రాపి, హృదయ నిహితైః = మనసి స్థాపితైః, తత్సందేశైః - తస్య=భర్తుః-సందేశైః, త్వత్సమీప మాగతమ్, భర్తృసన్దేశకథనార్థ మాగత మిత్యర్థః, అమ్బువాహం = మేఘం, విద్ధి = జానీహి ; న కేవల మహం వార్తాహరః కింతు ఘటకోఽపీత్యాశయే నాహ-యోఽమ్బువాహః = మేఘః, అబలానాం= స్త్రీణాం - వేణయ-స్తాసాం - మోక్షే = మోచనే - ఉత్సుకాని, పథి, శ్రామ్యతాం = శ్రాన్తి మాపన్నానాం, ప్రోషితానాం=ప్రవాసినాం-పాన్థానామిత్యర్థః, బృన్దాని = సఙ్ఘాన్, మన్ద్రైః గమ్భీరైః - అతఏవ-స్నిగ్ధైః = మధురైః, ధ్వనిభిః = గర్జితైః-కరణైః, త్వరయతి, పాన్థోపకారిణో మే కిము వక్తవ్యం సుహృత్సూపకారిత్వ మితి భావః.

శ్రోతలను తనమాటలు వినుటకు అభిముఖులనుగా చేసికొను నేర్పును మేఘునికి యక్షుఁ డుపదేశించుచున్నాఁడు.

అవిధవే =విధవకానిదానా (యక్షి ఏ మనిష్టము వచ్చునో యని మనస్సులో పడుచున్నదిగులు భర్తజీవించియున్నాఁడని సూచించుచున్న యీసంబోధన చేత నిరసింపఁబడుచున్నది), మామ్=నన్ను, భర్తుః = నీపతియొక్క, ప్రియంమిత్రమ్ ప్రియమిత్రునిఁగా, హృదయనిహితైః—హృదయ = మనస్సులో - నిహితైః=ఉంచుకొనఁబడిన, తత్సందేశైః—తత్ = అతనియొక్క - సందేశైః = వాచికములతో, త్వత్సమీపమ్—త్వత్ = నీయొక్క - సమీపమ్ - చెంతకు, ఆగతమ్ = వచ్చినవానినిగా, (భర్త చెప్పినవార్తను నీకు చెప్పుటకు వచ్చితి నని యర్థము), అమ్బువాహమ్ = మేఘునిఁగా, విద్ధి = ఎఱుఁగుము; 'నేను కేవలవార్తాహరుఁడనుగాను మఱి యేమనిన ఘటకుఁడనుకూడ' నని తెలుపుచున్నాఁడు:—యః = ఏ మేఘుఁడు, అబ...కాని - అబలా = అబలలయొక్క అనఁగా స్త్రీలయొక్క - వేణి = జడలయొక్క - మోక్ష = విప్పుటయందు - ఉత్సుకాని = కోరికతో ఉద్యుక్తములయి, పథి = మార్గమందు, శ్రామ్యతామ్=ఆయాసపడుచున్న, ప్రోషితానామ్= దేశాంతరగతులయొక్క అనఁగా బాటసారులయొక్క, బృన్దాని = సమూహములను, మన్ద్రస్నిగ్ధైః—మంద్ర = గంభీరములును - స్నిగ్ధైః = శ్రావ్యములు నయిన, ధ్వనిభిః = ధ్వనులచేత, త్వరయతి = అవసరపెట్టునో; అట్టిమేఘుఁడను నేను-అపరిచితులైనబాటసారులకే ఉపకారము చేయునట్టి నేను మిత్రులవిషయములో ఉపకారము చేయుట చెప్పవలయునా, అని భావము.

తా.—ఓసుమంగలీ నేను నీభర్తకు ప్రియమిత్రుఁడను మేఘుఁడను అతనియొద్దనుండి నీకు కుశలవార్తను తెచ్చినాఁడను. ఆవార్తను మఱవక మిక్కిలిశ్రద్ధతో మనస్సులో పెట్టుకొని తెచ్చితిని. స్వాభావికముగానే నేను విరహపీడితులైనబాటసారులను తమనిమిత్తమై విరహవ్రత మాచరించుచుండు ప్రియతమలకడకు పొమ్మని శ్రావ్యమయిన గంభీరధ్వనులతో త్వరపెట్టువాఁడను, మిత్రులయిన మిమ్ముఁ గూర్చుటకు నేను యత్నించుట యేమి యాశ్చర్యము?

వ.—పూర్వశ్లోకములో 'స్తిమితనయనామ్' అనుటచే నితఁడెవరో యనిశంకించుచు నతనివైపు ఆమె చూచుచుండు నని చెప్పఁబడినదిగదా. ఆశంకనే ఇందు 'భర్తుర్మిత్రమ్' అనుటచే నివారించుచున్నాఁడు. కాంతుని మిత్రుఁడు గావునను— 'ప్రియమ్' సామాన్యమయిన మిత్రుఁడుగాక ప్రియమిత్రుఁడుగావునను - అనౌచిత్య దోషము లేదని ఆమె మేఘుఁ డచట నుండుటకు అంగీకరించు ననియు, 'ఏల వచ్చినాఁడు?' నాకాంతుని వృత్తాంతము నేమయిన చెప్పవచ్చినాఁడా ? అనునాశంకకు - 'అవిధవే' - అని నీభర్త బ్రతికియున్నాఁ డని సూచించుటచేత మగనిక్షేమమునకు సంతసిల్లి అతనివృత్తాంతము నితఁ డెఱిఁగియున్నాఁడు, అవశ్యము ఇతనిమాటలు వినవలయు నని యామె యాసక్తిపడు ననియు, అందఱు వచ్చునట్లు ఇంటిద్వారముగుండ రాక కిటికీగుండ అగపడనేల యనుసందేహమునకు - 'అమ్బువాహమ్'- నేను మేఘుఁడను భూమికి అంటిసంచరించువాఁడను కాను ఉన్నతప్రదేశములందు సంచరించువాఁడను - కావున గవాక్షగతుఁడనై భాషించుచున్నాను - అనియు, 'హృదయనిహితైః' అనుటచే మఱవక మార్పక మిగుల జ్ఞప్తితో అతనివార్తలను తెచ్చితి ననియు, 'త్వత్సమీపమ్' అనుటచే ఆసందేశములు నీకే అనియు, 'శ్రామ్యతామ్' అనుటచే విరహతప్తు లనియు, 'వేణి' అనుటచే విరహవ్రతధారిణు లనియు, అందుచేత పతివ్రత లనియు, అందుచేత ఆపాంథులయందు అత్యంతానురక్త లనియు, కావుననే తద్వియోగముచే ఆపాంథులు 'శ్రామ్యతామ్' పీడితులగుచున్నా రనియు, 'అబలా' - అబలలును పతివ్రతలును విరహిణులును అగుటచే త్వరగా భర్తలు వచ్చి కూడనియెడల నాస్త్రీలు బ్రతుకరనియు, అట్టియపాయము మేఘోదయముచేతనే కలుగును కాన ఆపాపము తనకే కలుగు ననుభయముచేతను కనికరముచేతను తాను ఆభర్తలను 'మన్ద్రస్నిగ్ధైః' - మంచిమాటల మందలించి 'త్వరయతి' - ఇండ్లకుఁ గాంతలప్రాణము కాపాడు మని తటుము ననియు, అనఁగా మేఘోదయము కాఁగానే పాంథులు విరహ మోర్వకయు కాంతలప్రాణము నిలుపుకొనుటకును తమతము తావులకు త్వరగా పోయి చేరుదు రనియు, పాంథమాత్రులనే వారికాంతలతోఁ గూర్చు నేను